## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని
# పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




***కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 30, ( ప్రజాజ్యోతి )***

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపల్ లు , మునిసిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం | 31 | జనవరి | 2025 • పేజీలు : 8



# ఆక్రమణలపై చర్యల్లేవ్... సర్దుబాట్లే..!

- ఇల్లందు మున్సిపాలిటీలో ప్రభుత్వ భూమి ఆక్రమణ..?
- ఆక్రమణ స్థలంలో బహుళ అంతస్తుల నిర్మాణాలు
- కబ్జాదారులపై చర్యలు శూన్యం
- ఓ నోటీస్ తో సరిపెట్టుకున్న మునిసిపల్ శాఖ
- సర్దుబాట్లకు తెరలేపిన కొందరు అధికారులు
- రెవెన్యూ శాఖ తీరుపై పలు అనుమానాలు..?
- రిజిస్ట్రేషన్ కార్యాలయం సాక్షిగా మరో 4700 గజాల కైంకర్యానికి శ్రీకారం.

2 లో..

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

ఇల్లందు మున్సిపాలిటీలో జరుగుతున్న ప్రభుత్వ స్థలాల భూ ఆక్రమణ, నిర్మాణాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం మాని.. ఈ అనైతికతను సర్దుబాటు చేసే దిశగా పావులు కదుపుతున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో ఓ విద్యాసంస్థ అధినేతతో పాటు పలువురు కలిసి ప్రభుత్వ స్థలాలను కబ్జాచేసి అనుమతి లేని నిర్మాణాలు యధేచ్ఛగా జరుపుతున్నారు. ఇలాంటి విషయాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం చలనం లేకుండా వ్యవహరించడం పట్ల పలువురు అసహనం వ్యక్తపరుస్తున్నారు.




# ఎండు గంజాయి పట్టివేత

### ఇరవై లక్షల విలువైన గంజాయి స్వాధీనం
### పోలీసుల అదుపులో ముగ్గురు వ్యక్తులు
### కారు స్వాధీనం

***భద్రాచలం, జనవరి 30 (ప్రజాజ్యోతి):***

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్ లోని చెక్ పోస్ట్ వద్ద హైదరాబాద్ కు చెందిన నార్కోటిక్స్ బృందం వాహన తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కారు కనిపించడంతో కారును తనిఖీ చేయగా అందులో 81.950 కిలోల ఎండుగంజాయి లభ్యమైంది. ఆ గంజాయి తరలిస్తున్న కారులో ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా చత్తీస్ గఢ్ లోని

మిగతా 2 లో...

# రోడ్డు భద్రత మన బాధ్యత

***కొత్తగూడెం క్రైమ్, జనవరి 30 (ప్రజాజ్యోతి)***

ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించాలని, జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు స్పష్టం చేశారు. కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రకాశం స్టేడియంలో వాహనదారుల అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 2000 మంది వాహనదారులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు

మిగతా 2 లో...

### వాహనదారుడు తప్పక భద్రతా నియమాలను పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు



# స్కాలర్షిప్ లు విద్యార్థులకు అందేలా చూడాలి

### –వీడియో కాన్ఫరెన్స్ లో గిరిజన సంక్షేమశాఖ సెక్రటరీ శరత్

***భద్రాచలం, జనవరి 30 (ప్రజాజ్యోతి):***

గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నడుపుతున్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కు సంబంధించిన పూర్తిస్థాయి డాటా సంబంధిత కళాశాలలను తెప్పించి సోమవారం నాటికి కళాశాలల్లో విద్యార్థినులకు అందేలా చొరవ చూపాలని ట్రైబల్ వెల్ఫేర్ డీడీ, డీటీడీవోలను గిరిజన సంక్షేమశాఖ సెక్రటరీ శరత్ ఆదేశించారు. గురువారం సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కమీషనర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా పీవో పాల్గొన్నారు. గిరిజన సంక్షేమశాఖ ఇనిస్టిట్యూట్ లలో పనిచేస్తున్న డైలీవేజ్ వర్కర్లు, పీఎంహెచ్ వర్కర్లు, ఏఎన్ఎం, సీఆర్టీలకు వేతనాలకు సంబంధించి బడ్జెట్ విడుదల

మిగతా 2 లో...



## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

బుధవారం కేంద్ర ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి మనలోకి వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్రంలో మెదక్– నిజామాబాద్– ఆదిలాబాద్ – కరీంనగర్ స్థానాలతో పాటు వరంగల్ – ఖమ్మం– నల్లగొండ ఉపాధ్యాయ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న జారీకానుండగా ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ దాఖలు చేసేందుకు అవకాశం కల్పించారని, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన, నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 13వ తేదీ వరకు గడువు విధించారని తెలిపారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, మార్చి మూడవ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నియమనిబంధనలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకులకు సంబంధించిన ఫొటోలు, ప్రకటనలు, పోస్టర్లు, బ్యానర్లు తొలగించాలని, బస్టాండ్, పబ్లిక్ పార్ వంటి ప్రాంతాల్లో ఉన్న హోర్డింగులు, బ్యానర్లు, స్టికర్లు తొలగించాలని ఆదేశించారు. ప్రజలను ప్రభావితం చేసేలా గోడలపై ఉన్న రాతలను చెరిపివేయాలని, దేశ, రాష్ట్ర, స్థానిక రాజకీయ నాయకులకు సంబంధించిన విగ్రహాలను కవర్ చేయాలన్నారు.

## స్కాలర్షిప్ లు విద్యార్థులకు అందేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి...)

చేసినందున వారికి సంబంధించిన బిల్లులు వెంటనే విడుదల చేసి సరఫరా చేసే కాస్మోటిక్స్, నిత్యావసరాలు సకాలంలో వసతిగృహాలకు అందాలన్నారు. వచ్చే నెలలో జరిగే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహణకు కలెక్టర్ కు నిధులు విడుదల చేయడం జరుగుతుందని, నియోజకవర్గ ఎమ్మెల్యే సూచించిన ప్రకారం జయంతిని నిర్వహించాలని సూచించారు. స్కాలర్షిప్, కాస్మోటిక్స్, డైలీవేజ్ వర్కర్ల వేతనాలు, సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి, సోలార్ ప్యానల్ ఏర్పాటు కోసం భూముల వివరాలు సేకరించి ప్రతిపాదనలు సంక్షేమశాఖకు సమర్పిస్తామని పీవో రాహుల్ సెక్రటరీ శరత్ కు వీడియో కాన్ఫరెన్స్ లో వివరించారు. ఈ కార్యక్రమంలో డీడీ మణెమ్మ, గురుకులాల ఆర్సీవో నాగార్జునరావు, డీఎం జీసీసీ సమ్మయ్యలు పాల్గొన్నారు.

## ఎండు గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)

సుక్మా జిల్లా కుంట గ్రామంలోని మర్లగూడకు చెందిన మడివి నంద, బూర్గంపహాడ్ మండలనికి చెందిన ప్రముఖ విలేఖరులుగా గుర్తించి వీరు కుంట నుంచి కారులో గంజాయి తరలిస్తున్నట్లు తెలుసుకుని వారి వద్ద ఉన్న గంజాయి, గంజాయి రవాణాకు ఉపయోగించిన కారు (హుండాయ్ గ్రాండ్ ఐటెం ఆస్త్రా)ను స్వాధీనం చేసుకుని భద్రాచలం పోలీసులకు అప్పగించారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.20.25 లక్షలు ఉంటుందని తెలిపారు. పట్టుబడిన వారిలో ఇద్దరు విలేకరులు కావడం... కారుకు ప్రెస్ స్టిక్కర్ అంటించుకుని గంజాయి అక్రమ రవాణాకు పాల్పడటంతో ఈ వార్త దావానంలా వ్యాపించి సంచలనం కలిగించింది. గంజాయి అక్రమ రవాణాలో పట్టుబడిన నిందితులను లోతుగా విచారిస్తున్నట్లు భద్రాచలం పోలీసులు తెలిపారు.

# ఆక్రమణలపై చర్యల్లేవ్... సర్దుబాట్లే

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనవరి 30, (ప్రజాజ్యోతి ):*

స్థానిక ప్రజాప్రతినిధి, ఉన్నతస్థాయి రెవిన్యూ అధికారుల దృష్టిలో సైతం ఈ కబ్జా బాగోతం ఉన్నప్పటికీ.. ఇల్లందు మండల రెవిన్యూ అధికారి మాత్రం అధికారికంగా ఎలాంటి ముందడుగు వేయ్యకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ అంశంపై మున్సిపల్ అధికారులు ఓ నోటీస్ జారీ చేయగా, రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం కాలక్షేపం చేస్తూ.. సర్దుబాట్లకు తెరలేపినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. దీంతో ఇక్కడి అధికారుల బలహీనతను ఆర్థికంగా అర్థం చేసుకున్న ఆక్రమణదారులు మాత్రం ఈ విద్యాసంస్థ ఆవరణంలోనే మరో 4700 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయం సాక్షిగా క్రైంకర్యానికి శ్రీకారం చుట్టారు.

### రెవిన్యూ మౌనం పై పలు అనుమానాలు..

ఇల్లందు పట్టణంలో ఆక్రమణలకు గురైన కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు, స్థలాలను కాపాడుకోవడంలో రెవెన్యూ శాఖ విఫలమవుతోంది. ప్రభుత్వ స్థలాల ఆక్రమణ, కబ్జాలపై ఈ శాఖ తొలుత దృష్టి సారించాల్సి ఉంటుంది. అయితే ఇల్లందు మండలంలో అధికారులు మాత్రం తమ బాధ్యతకు పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు 609 సర్వే నెంబర్లో ఏకరాల కొద్ది ప్రభుత్వ స్థలాలు ఆక్రమాణలకు గురవుతున్న.. ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఒకే విద్యా సంస్థకి చెందిన వ్యక్తులు కొందరు కలిసి సుమారు 3 ఎకరాల భూమిని ఆక్రమణ చేసి అందులో నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే దీనిపై కన్నెర్ర చేయవలసిన రెవిన్యూ శాఖ మాత్రం కళ్లు మూసుకుని వ్యవహరిస్తుంది. ఈ ఆక్రమణ, అనుమతి లేని కట్టడాలపై మున్సిపాలిటీ అధికారులు మాత్రం తమవంతుగా నోటిసు జారీ చేసి తదుపరి కార్యచరణక రంగం సిద్ధం చేస్తున్నారు. కాని తొలుత స్పందించాల్సిన రెవిన్యూ అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తు.. మౌన పోరాటానికి శ్రీకారం చుట్టారు. దీంతో ఆ శాఖ అధికారులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కొందరి అధికారుల వక్ర బుద్ధి వల్ల రెవెన్యూ శాఖ అబాసుపాలు అవుతోంది. దీనికి తోడు మున్సిపాలిటీ పరిధిలో ఎకరాల కొద్ది ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై పట్టణవాసులు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటీ అధికారుల చర్యల అనంతరం మా విధులు నిర్వహిస్తామని.. నేరుగా మండల రెవెన్యూ అధికారే సంకేతాలు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో కొందరు అధికారులు చేతివాటం చూపించారన్న ఆరోపణలు జిల్లావ్యాప్తంగా గుప్పుమంటున్నాయి. దీంతో ఈ విషయంపై రెవిన్యూ అధికారులు వహిస్తున్న మౌనం వెనుక ఏమైనా రహస్యం దాగి ఉందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

### లీజు పేరిట మరో 4,700 గజాలు..

ఇల్లందులోని 14 నెంబర్ బస్తీలో ఎకరాల కొద్ది ఆక్రమణకు గురైనా ప్రభుత్వ స్థలం పరిసరాల ప్రాంతాలలో ఎక్కువ జనావాసం కనిపించరు. ఇక్కడికి వెళ్లేందుకు ప్రధానంగా ఒకే ద్వారం కావడంతో ఇటువైపు భూములు ఎక్కువగా ఆక్రమణలకు గురవుతున్నాయి. ఇదే అదునుగా భావించిన కొందరు విద్యాసంస్థ పేరిట భారీగా భూ కబ్జాలకు తెరలేపారు. కొంతకాలం వరకు విద్య పేరుతో కార్యకలాపాపలు నిర్వహిస్తూ.. ప్రస్తుతం బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రస్తుతం ఆక్రమణలో ఉన్న భూమి కాకుండా.. ఆ పరిసర ప్రాంతానికి ఆనుకుని ఉన్న మరో 4700 గజాలపై చిలుకు స్థలాన్ని లీజు పేరిట అన్యాక్రాంతం చేసేందుకు ఈ ఈ బృందం తెరలేపినట్టు తెలుస్తుంది. ఇతరుల వద్ద నుండి లీజు తీసుకున్నట్టు పత్రాలు సిద్ధం చేసి నేరుగా రిజిష్టర్ కార్యాలయంలో ఒప్పందానికి శ్రీకారం చుట్టినట్టు సమాచారం. అయితే ఇల్లందు నడిబొడ్డున ఇంతటి అక్రమణల వ్యవహారం జరుగుతున్న రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇలాంటి విషయాలపై చర్యలు తీసుకోవడం మాని కేవలం సర్దుబాట్లకే తావిస్తున్నారని తెలుస్తుంది. ఇప్పటికే ఈ వ్యవహారం జిల్లా వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. దీంతో ఈ కబ్జా బాగోతంపై ఇక్కడి అధికారులు వ్యవహరిస్తున్న తీరు పట్ల స్థానికులు, జిల్లా వాసులు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నత స్థాయి అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి, ప్రభుత్వ స్థలాలను రక్షించాలని పట్టణ వాసులు కోరుతున్నారు. బాధ్యతగల వృత్తిలో ఉంటూ సర్దుబాటులకు తెరలేపిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎన్నికల హామిలను గంగలో కలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం. .మెచ్చా

*దమ్మపేట, జనవరి30(ప్రజాజ్యోతి ):*

రాష్ట్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ అధిష్టాన ఆదేశాలతో మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన నిరసనగా కార్యక్రమం లో అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ క్రమంలో మండల పరిషత్ కార్యాలయంలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తల సమక్షంలో నివాళులు అర్పించి,అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ అబద్ధపు హామీలతో, బూటకపు మాటలతో రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని తీరా అధికారం చేపట్టాక ప్రజా సమస్యలను, ఇచ్చిన హామిలను గాలికొదిలేసి సర్వే ల పేరుతో కాలయాపన చేస్తుందని విమర్శించారు.పథకాల అమలులో చిత్త శుద్ధి లేని ప్రభుత్వం రకరకాల స్టంట్ లతో రాష్ట్ర ప్రజలను గందరగోళానికి గురిచేయడం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.హామి ల అమలు విషయం లో ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే సహించలేక తప్పుడు కేసులు బనాయిస్తూ,భౌతిక దాడులకు దిగుతుందని మెచ్చా ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టారు.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిందని ఈ సందర్భంగా మెచ్చా



తెలియజేశారు. 100 రోజులలో ఎన్నికల హామిలను అమలు చేస్తామని గొప్పలు చెప్పుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులైనా అమలు చేయక పోవడం రాష్ట్ర ప్రభుత్వ మోసకారితనానికి నిదర్శనమనని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా మాయమాటలు మానుకోని ఎన్నికల హామిల అమలు పై దృష్టి సారించాలని,లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాపోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల కార్యదర్శి దొడ్డా రమేష్, నాయకులు రావు జోగేశ్వరరావు, దారా యుగంధర్,అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీనివాసరావు, పాకనాటి శ్రీనివాసరావు, ఉయ్యాల లక్ష్మీనారాయణ, తాళ్ళ వెంకటేశ్వరరావు, పిట్టల లాలూ,రూపా రాంబాబు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మన బాధ్యత

(మొదటి పేజీ తరువాయి...)

రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ముందుగా విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రతా నియమాలను సూచిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ద్వారా దేశంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవించి ఎంతో మంది తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వాహనదారులందరూ హెల్మెట్, సీట్ బెల్టు ధరించి వాహనాలను నడపాలని కోరారు. ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఓవర్ లోడ్, రాంగ్ రూట్లో ప్రయాణించడం లాంటి తప్పిదాలతో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం ఆటో డ్రైవర్లు ఉద్దేశించి మాట్లాడుతూ ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగించే ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలను ఉపయోగించుకోవాలని, పోలీసు వారు సూచించిన నియమాలను పాటించి, బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసు వారికి సమాచారం అందించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది వేల ఆటోలకు పోలీస్ శాఖ తరపున స్టిక్కర్లను ఈ సందర్భంగా ఎస్పీ ఆవిష్కరించారు. ఆటో డ్రైవర్ల తమ సమాచా



రంతో కూడిన స్టిక్కర్లను కచ్చితంగా అమర్చుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్ కళాబృందం, జిల్లా పౌరసంబంధాల శాఖ కళాకారుల చేత ట్రాఫిక్



అవగాహనపై పాటల రూపంలో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు రెహమాన్, చంద్రభాను, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, మున్సిపల్ కమీషనర్ శేషాంజనేయ స్వామి, జిల్లా రవాణాధికారి వెంకట రమణ పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్, మదార్, పట్టణ సీఐలు కరుణాకర్, రమేష్, శివ ప్రసాద్, జూలూరుపాడు సీఐ ఇంద్రశేనారెడ్డి లను శాలువాలతో ఎస్పీ సత్కరించి, అభినందించారు.

# ఎస్ఎఫ్ఐ మహాసభలు జయప్రదం చేయండి

**జిల్లా ఉపాధ్యక్షులు – యస్. భూపేందర్**



*భద్రాచలం టౌన్, జనవరి 30 ప్రజాజ్యోతి :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)4వ మహాసభలు జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షులు భూపేందర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పాల్వంచ పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 5, 6 తేదీల్లో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ , జూనియర్, డిగ్రీ కాళాశాల నందు ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు కొప్పుల రవీంద్ర అధ్యక్షతన కరపత్రం విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్ షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపుకోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, జిల్లాలో కాకతీయ యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా అప్ గ్రేడ్ చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్ టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామనీ, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు , వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనేక మంది విద్యార్థి అమరవీరులు ప్రాణ త్యాగం చేసిన త్యాగాల గడ్డపై 4వ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. జిల్లా మహాసభలకు జిల్లాలోని 23 మండలాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు, భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీనీ ఎన్నుకొని నూతన ఓరవడితో విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం జిల్లా మహాసభలో సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు విద్యార్థి ఉద్యమాన్ని రూపకల్పన చేసి విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి పోరాటాలు, ఉద్యమాలు, రూపకల్పన చేయడం జరుగుతుందని ఈ మహాసభల జయప్రదంకై విద్యారంగ బలోపేతానికి శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, వి ద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, వినోద్, రవీంద్ర , రాము, ప్రసాద్, కిరణ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

## ఎస్ఓటూ జిఎంకు ఘన సన్మానం



*ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి:*

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఎస్ఓటూ జిఎంగా పదవి విరమణ పొందిన బొల్లం వెంకటేశ్వర్లును గురువారం ఐఎన్టియుసి సెంట్రల్ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో పూల మాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహబూబ్, జిఎం కార్యాలయ పిట్ సెక్రటరీ యాదగిరి, నాయకులు మోయిన్, ధర్యసింగ్, విజయ్, రామారావు, రఘు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు, మంత్రిని కలిసిన నేతలు





*ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి:*

హైదరాబాద్ గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, బంజారా హిల్స్ లోని మినిస్టర్స్ కాలనీలో రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గురువారం ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇల్లందు నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలలో అతి త్వరలో జరగనున్న ఎన్నికలకు సిద్ధం కావాలని, కష్టపడి పనిచేయాలని సూచించినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి, గార్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో ఖాజా గౌస్



*ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి :*

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గురువారం ఢిల్లీ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ముఖ్యమంత్రి షీలా దిక్షిత్ కుమారుడు సందీప్ దిక్షిత్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల కో –అబ్జర్వర్ యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు ఎన్నో ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఢిల్లీ ప్రజలు అలోచించి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు జావేద్ అన్సారీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గద్దర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

**మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షుడు చెట్టి సురేష్**



*అశ్వాపురం, జనవరి 30 ప్రజా జ్యోతి :*

ప్రజా గాయకుడు ప్రజలలో తన పాటలతో చైతన్యాన్ని నింపుతూ ముందుకు తీసుకెళ్లిన తెలంగాణ ఉద్యమంలో తనదైన ముఖ్య పాత్ర వహించి తన ఉద్యమ పాటలతో ప్రజలలో చైతన్యాన్ని నింపిన ప్రజా యుద్ధవీరుడు గద్దర్ పైఅనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే క్షమాపణ చెప్పాలని మాల జన సమితి పినపాక నియోజకవర్గం అధ్యక్షుడు చెట్టి సురేష్ డిమాండ్ చేశారు. ఒక దళిత ప్రజా గాయకుడిని ఇలాంటి మాటలు మాట్లాడటం సమంజసం కాదని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని వారు తెలియజేశారు. దళితులని చిన్నచూపు చూస్తే ఇకపై ఊరుకోమని వారు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గం మాల జన సమితి నాయకులు చెట్టి మల్లేష్ ,జూపల్లి ధ్రువ కుమార్, చెట్టి మనోజ్ కుమార్, డేవిడ్ వినోష్, నరసింహారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు .

## పురుషోత్తం ను పరామర్శించిన ఎమ్మెల్యే



*ఇల్లెందు, జనవరి 30, ప్రజాజ్యోతి :*

పట్టణంలోని స్థానిక పాత బస్టాండ్ సమీపంలో గల 6వ వార్డుకు చెందిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు గౌరిశెట్టి పురుషోత్తం ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య గురువారం వారి ఇంటికి పరామర్శించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ పురుషోత్తం త్వరగా కోలుకొని మరల పలువురికి మంచి సేవా కార్యక్రమాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, శ్రీ హరిహర క్షేత్ర ఆలయ కమిటీ డైరెక్టర్లు కండె రమేష్, పల్లెర్ల చంద్రశేఖర్, వ్యామసాని జనార్దన్ రావు, గోరంట్ల విజయ్, రవి కిరణ్, అను, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్



*ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి :*

గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడాన్ని నిరసిస్తూ గురువారం అంబజార్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి 400 రోజులైనా అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతూ పథకాల్లో కొర్రీలు పెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 421 మంది రైతులు, 30 మంది ఆటో డ్రైవర్లు, గురుకులాల్లోని 55 మంది విద్యార్థులు మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలను అమలు చేయాలని ప్రభుత్వానికి చెప్పినప్పటికీ ఎలాంటి చలనం లేకపోవడంతో విగ్రహాలకు వినతి పత్రాలను ఇవ్వాల్సిన పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వచ్చిన పనులకే నేడు మరోసారి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గానికి ఇప్పటివరకు ఒక్క రూపాయి నిధులు తెచ్చిన దాఖలు లేవన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తిరగబడి తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవిలాల్, ఎస్. రంగనాథ్, పరుచూరి వెంకటేశ్వర్లు, జెకె శ్రీను, శీలం రమేష్, బావ్ సింగ్, రేణుక, అబ్దుల్ నభి, జబ్బార్, గిన్నారపు రాజేష్, ఆదూరి రవి, సురేష్ నాయక్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన అధికారికి సన్మానం



**ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి :**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా ఎస్ఓటూ జీఎంగా పదవి విరమణ చేసిన బొల్లం వెంకటేశ్వర్లును గురువారం జీఎం వీసం కృష్ణయ్య, ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ బొల్లం వెంకటేశ్వర్లు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పని చేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని ప్రశంసించారు. ఆయన అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, గుర్తింపు సంఘ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, ప్రాతినిధ్య సంఘ పిట్ కార్యదర్శి జి.యాదగిరి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## గాంధీజీ అహింసా సిద్ధాంతమే దేశప్రజలకు శ్రీరామ రక్ష

**పాల్వంచ, జనవరి30 ప్రజా జ్యోతి :**



గాంధీజీ అహింస సిద్ధాంతం ద్వారానే భారతదేశానికి స్వతంత్రం తీసుకొచ్చారని, ఆయన సిద్ధాంతాలే దేశ ప్రజలకు శ్రీ రామరక్ష అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మహాత్మ, జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం పాల్వంచ మార్కెట్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి సకలజనుల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణానికి చెందిన వర్తక సంఘం, వ్యాపారస్తులు, వివిధ రాజకీయ పక్షాలు, హమాలీలు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ అహింస వాదంతో ఎంతటి కఠిన లక్ష్యాలనైనా సాధించవచ్చని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి గాంధీజీ అన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి భారతీయుడు ఆయన అడుగుజాడల్లో నడవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆచార్యులు, బ్యాంకు చారి, కొప్పరపు రాము, పసుమర్తి నాగేశ్వరరావు, కుమార్ సా ర్, మీసాలింగయ్య, సందు ప్రభాకర్, బెల్లంకొండ వాసుదేవరావు, దోర్నాల సతీష్, సునీల్, పెండ్యాల రాము, శేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1న మిర్చి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టేకులపల్లి, జనవరి 30, ప్రజాజ్యోతి :**



మండల కేంద్రంలోని ముత్యాలంపాడు, సీతారాంపురం, సులానగర్ గ్రామాల్లోని మిర్చి వ్యవసాయ క్షేత్రాలకు స్వయంగా ఇల్లందు మార్కెట్ కమిటీ గ్రేడ్ 3 కార్యదర్శి నరేష్ కుమార్ వెళ్లి రైతులకు మన వద్ద నుంచి ఖమ్మం వెళ్లాలన్న, మహబూబాద్ వెళ్లాలన్న రైతులకు భారంతో కూడిన ఖర్చుగా భావించి రైతులకు మేలు చేయాలని ఒక భావనతో వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్ణయం తీసుకొని మిర్చి బయ్యర్లతో మాట్లాడి ఖమ్మం మిర్చి మార్కెట్లో పెట్టినటువంటి వారితో మాట్లాడి ఒకటవ తేదీన టేకులపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తాం అని తెలిపారు. టేకులపల్లిలో ప్రారంభించే మిర్చి కొనుగోలు కేంద్రంలో నాణ్యత ఉన్న మిర్చి రైతుకు సరైన ధర అందించే విధంగా చూస్తామని వారు తెలిపారు. రైతులు మార్కెట్ మాకు అందుబాటులో ఉంటే మంచిదే అని రైతుల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ చూపిన మార్గంలో నడవాలి

**ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి :**




ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ చూపిన శాంతి, అహింస అనే మార్గంలో నడవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. గురువారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆమ్ బజార్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశాభివృద్ధిలో మహాత్మా గాంధీ సూచనలను అనుసరిస్తూ యువత అడుగులు వేయాలన్నారు. ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ అన్నివేళలా ప్రజలకు సేవ చేసేందుకు ముందుంటుందని ఆర్యవైశ్యుల సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇల్లందు పారిశుధ్య కార్మికులకు దుస్తులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, కొక్కు నాగేశ్వరరావు, జాఫర్, ఆర్యవైశ్య మహాసభ పట్టణ, మండల అధ్యక్షుల అర్వపల్లి రాధాకృష్ణ, ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, ఆర్య వైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి యేలుగూరి నగేష్ కుమార్, మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, సీనియర్ ఆర్యవైశ్యులు వ్యామసాని జనార్దన్, తాటిపల్లి సుబ్బారావు, యువజన సంఘం అధ్యక్షుడు అనుబాబు, కండే రమేష్, మైలవరపు బసవయ్య, గోరంట్ల విజయ్, గౌరిశెట్టి కృష్ణ (మాయ), సైఫా రాజు, పుల్లూరు సతీష్ కుమార్, ఉపేంద్రనాథ్, వాసు, లగడపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మునగ సాగుపై రైతులకు అవగాహన

**టేకులపల్లి, జనవరి 30,ప్రజాజ్యోతి :**



మునగ సాగు, దీనికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అందించే రాయితీలు పై గ్రామీణ ప్రాంత రైతులకు విస్తృతంగా మునుగ సాగుపై గురువారం ఏ డి ఏ లాల్చంద్ రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా బోడు గ్రామం మోదులగూడెం గ్రామ రైతు కేదార్ల నరసయ్య ఆరెకరాల వ్యవసాయ క్షేత్రంలో గురువారం నాడు ఏడిఏ లాల్చంద్ మునుగ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించి, అనంతరం వారు మాట్లాడుతూ మండలం మునగ సాగు రైతులకు ఒక వరం అని అన్నారు. మనం మన పొలంలో పని చేసుకుంటూ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీ రూపంలో, మెటీరియల్ రూపంలో మనకే డబ్బులు వచ్చే అద్భుతమైన అవకాశం మునగ సాగు ద్వారా ఉందని ఆయన తెలిపారు. మండలంలోని సమస్త రైతులకు మునగ సాగు చేపట్టినట్లయితే గణనీయమైన లాభాలు పొందే అవకాశం ఉంది కావున సన్న, చిన్నకారు రైతులు ఉపాధి హామి కార్డు ఉన్న రైతులు ఈ పథకం క్రింద ఎకరాకు సుమారు 120,000 రూ సబ్సిడీ పొందే అవకాశం ఉంది. నీటి సౌకర్యం కలిగి ఉన్నరైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించినారు. మరిన్ని వివరాలకొరకు సంబంధిత అధికారులను సంప్రదించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏ వో అన్నపూర్ణ, ఏ ఈ వో పి. రమేష్, ఈజీఎస్టిఏ ఈశ్వరి, బోడు సెక్రటరీ లక్ష్మణ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీకి వినతి పత్రం అందజేసిన బిఆర్ ఎస్ నాయకులు

**కొత్తగూడెం, జనవరి 30, ప్రజాజ్యోతి :**

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు , కొత్తగూడెం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు సూచనల మేరకు లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి ఈరోజు వరకు 420 రోజులు పూర్తి అయిన సందర్భంగా ఇప్పటికీ హామీలు నెరవేర్చ నందున హామీలను నెరవేర్చాలని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించి 420 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మా గాంధీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉర్దూగర్ చైర్మన్ అన్వర్ పాషా , మాజీ మైనార్టీ అధ్యక్షులు ఇక్బాల్ పాషా, ప్రశాంతి నగర్ మాజీ వార్డు సభ్యులు పొదిలి వెంకటాచలం, శ్రీకాంత్ నాయక్, మాజీ సర్పంచ్ తాదూరి రజాక్, మెరుపు రమేష్, గోనె సురేష్, మహబూబ్ పాషా, ఎర్రబడి శీను,రసూల్, కోటా రాంబాబు, యమహా నాగబాబు, గడ్డిగుట్ట వెంకటేష్ ,జి. బద్రు, బి. బాలు, పి శివ ,ఎస్ రాము వాంకుడోత్ శీను, కొంపల్లి వెంకన్న, పరిపూర్ణాచారి, లౌడియా పూర్ణ, లౌడియా రామకోటి, రాజవరపు మురళి, పార్టీ నాయకులు కార్యకర్తలు ప పాల్గొన్నారు.



## హలో బీసీ .. చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు

**బూర్గంపహాడ్ జనవరి 30 ప్రజాజ్యోతి :**



ఫిబ్రవరి 2న జరిగే హలో బీసీ చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు మహంకాళి రామారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తరతరాలుగా రాజకీయంగా ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర అణిచివేతకు గురి అవుతున్న బీసీలు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలంతా ఏకమై తమ సత్తా చాటే దిశగా అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర జనాభాలో సగ భాగం పైనా బీసీ కులస్తులే ఉన్నప్పటికీ వివిధ రంగాల్లో తీవ్ర అన్యాయానికి గురవుతున్నామని, ఇక సహించేది లేదని ఫిబ్రవరి 2న వరంగల్ లో జరిగే హలో బీసీ..చలో వరంగల్ కార్యక్రమంలో బీసీ ల సత్తా చూపించేందుకు సిద్ధమవ్వాలని తెలిపారు. లక్షలాది మందితో బీసీ రాజకీయ యుద్ధభేరి కార్యక్రమాన్ని తీన్మార్ మల్లన్న, ఆర్ కృష్ణయ్య, ఆధ్వర్యంలో నిర్వహించేందుకు సన్నద్ధం అవుతున్నామని తెలిపారు. ఈ మేరకు బీసీ కులస్తులు రాజకీయాలకు అతీతంగా పార్టీ నేతలు, నాయకులు, యువత, కలిసికట్టుగా తరలి రావాలని తెలంగాణ బీసీ సంగం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజ్జంకి కనకాచారి, సెక్రటరీ చీమల పాటి కోటేశ్వర రావు, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ నిదానపల్లి బాలకృష్ణ, బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు దాసరి సాంబ, మండల ప్రధాన కార్యదర్శి మేకల నర్సింహారావు, ఉపాధ్యక్షులు చిప్పా రాజు, బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిగా విఫలమైనా ప్రభుత్వం , నెరవేర్చలేని హామీలు



**పాల్వంచ,జనవరి 30 ప్రజా జ్యోతి :**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అమలు కాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, 6 గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది.ఎన్నికల్లో విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన రోజు నుండే హామీలపై రకరకాల సాకులతో కాలం వెళ్లదీస్తూ, కొన్ని పథకాలకు ఏవేవో కొర్రీలు పెట్టి లబ్ధిదారులను తగ్గించే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది.రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. (బిఆర్ఎస్)ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. 2021 లోనే మా కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మీ బట్టి విక్రమార్క పాల్గొన్నారు. కేసీఆర్ మానవతా దృక్పథంతో ఆలోచించి, ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు రావాలనే ఆలోచనతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఆదాయ పరిమితిని సడలించారు. గ్రామీణంలో 60 వేలు నుంచి 1.50 లక్షలకు, పట్టణంలో 75 వేలు నుంచి 2.50 లక్షలకు పెంచారు. మేనిఫెస్టోలో మేము పెట్టక పోయినప్పటికీ రేషన్ కార్డు ద్వారా కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి ఇచ్చే బియ్యంను 4 కేజీల నుంచి 6 కేజీలకు పెంచడం జరిగింది. కుటుంబానికి 20 కేజీలు ఉన్న పరిమితిని ఎత్తివేసి, ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 6 కేజీలు ఇచ్చాము. 2.5 ఎకరాలు ఉన్న మాగాణి భూమిని 3.5 ఎకరాలకు పెంచాము. 5 ఎకరాలు ఉన్న చెలక భూమిని 7.5 ఎకరాలకు పెంచాము. మా కెసిఆర్ ప్రభుత్వంలో 6,47,479 నూతన రేషన్ కార్డులు జారీ చేశాము. రేషన్ కార్డులు జారీ కూడా ఏదో చారిత్రాత్మక కార్యక్రమమని ఎన్నడూ చెప్పుకోలేదు. కానీ రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమాన్ని కూడా చారిత్రాత్మకమైన కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి దారిద్ర్యం తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. బాండ్ పేపర్లు, అఫిడవిట్లు ఇచ్చి మరి ప్రజలను మోసగించారు.. గ్లోబెల్ సిగ్గుపడేలా అబద్దాలను ప్రచారం చేశారు. అశోక్ నగర్ లో తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు. ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాము. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ ని, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని లేదు, మోసపోయిన రైతుల తరుపున మా(బిఆర్ఎస్)పార్టీ పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశారు. మేము అధికారంలో ఉన్నపుడు కరోనా లాక్ డౌన్ నోట్ల రద్దు లాంటి ఆర్థిక సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొని మా కెసిఆర్ 28,275 కోట్ల రుణమాఫీ చేసిండు.రైతు భరోసాకు 15 వేలు, రైతు కూలీలకు 12 వేలు అని, ఇప్పుడు రైతు భరోసాకు 12 వేలు అంటూ ఒకసారి సంక్రాంతి, మరోసారి జనవరి 26 కు ఇస్తామని ఇప్పుడు మళ్ళీ మార్చి 31 కి అంటున్నావు. రైతు కూలీలకు 12 వేలు అన్నది భూటకం.అప్పుడు రైతు బంధు 10 వేలు బిక్షం అన్న రేవంత్ రెడ్డి 420 రోజులు గడుస్తున్నా రైతు భరోసా ఇవ్వలేదు.రైతు బందు సంవత్సరానికి రెండు విడుతలుగా క్రమం తప్పకుండ ఎకరాకు 10వేల చొప్పున మొత్తం 73,162 కోట్లు నేరుగా రైతుల అకౌంట్లలో జమ చేసిన ఘనత మా కెసిఆర్ ప్రభుత్వానిది. మీ అబద్దపు హామీలను నమ్మినా ప్రజలు మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో రోజుకో రైతు చొప్పున 412 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 420 రోజుల్లో దాదాపు 100 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారు. గురుకులాల్లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల,కల్తీ ఆహారం తిని 55 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మా కెసిఆర్ ప్రభుత్వంలో ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందిస్తూ,చెనేతలకు ఉపాధి కల్పించి వారికీ ఆర్థిక సహాయం అందించే వారు.ఇప్పుడు ఆడపడుచులకు బతుకమ్మ చీరలు లేవు, చేనేతలకు ఉపాధి కూడా లేదు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చిన 420 రోజుల్లో 30 మందికి పైగా చేనేతలు ఆత్మహత్యలు చేసుకున్నారు .గ్రామ సభలల్లో మీరు ఇచ్చిన హామీల గురించి మిమ్మల్ని ప్రశ్నించిన రైతులను పోలీసులతో, కాంగ్రెస్ గుండాలతో కొట్టిస్తున్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏరు దాటాక తెప్ప తగలేసే రకం, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చలేక బిఆర్ఎస్ పార్టీ పై నిందలు వేస్తున్నారు. అసలు మహాత్మా గాంధీ పేరుతో గద్దెనెక్కిన డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతాము. రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు హామీ ఇచ్చి 420 రోజులు గడిచిన సందర్భంగా జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి, డూప్లికేట్ గాంధీలు ఇచ్చిన హామీలను అమలు చేసే బుద్ధి వారికి ఇవ్వాలని మహాత్మా గాంధీకి విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, బి ఆర్ యస్ వి పాల్వంచ అధ్యక్షుడు జూపల్లి దుర్గా ప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు కొత్తచెరువు హర్షవర్ధన్, మారుముళ్ళ కిరణ్, కొట్టే రాఘవేంద్ర, పూజాల ప్రసాద్, తోట లోహిత్ సాయి పటేల్, కాలేరు అఖిల్ మహర్షి, రంజిత్, ప్రసాద్, మైవాలి పండు, రాకేష్, శ్రీను, రామారావు, చందు పాల్గొన్నారు.

## మండలం వ్యాప్తంగా కుష్టు వ్యాధిపై అవగాహన సధస్సు

**టేకులపల్లి, జనవరి30, ప్రజాజ్యోతి :**



జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి రోజు నుండి 15 రోజులు పాటు జరిగే స్పర్ష్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం వైద్యాధికారి ఆదేశానుసారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది మండల వ్యాప్తంగా గురువారం అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన సమావేశాలు ర్యాలీలు నిర్వహించారు. కుష్టు వ్యాధి అనేది మైకో బ్యాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల వచ్చే అంటూ వ్యాధి అని ఇది పూర్తిగా తగ్గిపోయే వ్యాధి అని దీనికి పూర్తి ఉచిత చికిత్స నాణ్యమైన మందులు ప్రభుత్వాసుపత్రిలో లభిస్తాయని ఈ వ్యాధిపై ఎటువంటి అపోహలు అనుమానాలు పెట్టుకోవద్దని ఈ వ్యాధి లక్షణాలైనా శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు, లావుగా మారి నొప్పితో కూడిన నరాలు ఉన్నవారు, కాళ్లు చేతుల కండరాలలో బలహీనత ఉన్నవారు, చేతులు పాదాలు నరములలో తిమ్మిర్లు ఉన్నవారు, పాదాలు చేతులలో నొప్పి లేని పుండ్లు, కనురెప్పలు పూర్తిగా మూసుకోలేకపోవడం, చెవి తమ్మెలు మందంగా మారడం, చర్మంపై బుడిపెలు వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని వెంటనే మందులు వాడినట్లయితే ఎటువంటి అంగవైకల్యం లేకుండానే ఈ వ్యాధి నుండి బయటపడవచ్చు కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ,ప్రజలు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ విగ్రహనికి వినతి



**టేకులపల్లి,జనవరి 30,ప్రజాజ్యోతి :**

భారతదేశ జాతిపిత మహాత్మాగాంధీ బాపూజీ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహనికి పూలమాల వేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 6 గ్యారంటీ లను అమలుపరచే విషయంలో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహనికి మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి బోడ బాలు నాయక్, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు , చీమలసత్యనారాయణ, కుమ్మరి కిరణ్, ఫూల్ సింగ్, లక్పతి, వెంకన్న ,లక్ష్మ నాయక్,బల్లెం సురేష్, రవి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఇంగ్లీష్ అండ్ కంప్యూటర్ (ఇడబ్ల్యు ఆర్ సి) కోర్సులలో ఉచిత శిక్షణ

**కొత్తగూడెం , జనవరి 30 ప్రజాజ్యోతి :**

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని 10వ తరగతి పాసైన నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు ఈ నెల 25వ తేదీ నుండి కొత్తగూడెం స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, కొత్తగూడెం నందు 90 రోజుల పాటు ఇంగ్లీష్ వర్కు రెడీనెస్ అండ్ కంప్యూటర్ కోర్సు ఉచిత వసతితో కూడిన శిక్షణ కల్పించడం జరుగుతుం ది. కావున అర్హత కలిగిన నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు బయోడే టా , సంభందించిన సర్టిఫికెట్ల జిరాక్సులతో కొత్తగూడెం స్కిల్ డెవలప్ మెం ట్ సెంటర్, కొత్తగూడెం నందు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పూర్తి సమాచారం కొరకు 9491954613 & 9985866916 నెంబర్లకు సంప్రదించగలరు.

## నేడు భద్రాచలం డిపోలో డయల్ యువర్ డియం

**భద్రాచలం టౌన్, జనవరి 30 ప్రజాజ్యోతి :**



నేడు భద్రాచలం టీయస్ఆర్టీసి డిపో లో డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలియజేశారు. గురువారం మీడి యా కు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ కార్యక్రమం ఉంటుందని, ఆర్టీసి సమస్యల పై మాట్లాడదలచిన వారు ఫోన్ నెంబర్ 9959225960 కు ఫోన్ చేయగలరని పేర్కొన్నారు.

## బాపు నీ సేవలు చిరస్మరణీయం

### మైలారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోగా. రాంబాబు



**ఆళ్ళపల్లి, జనవరి30 ప్రజాజ్యోతి :**

ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల మైలారం నందు గురువారం మహాత్మ గాంధీ వర్ధంతి ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణం లో గాంధీ పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. పిల్లలకు గాంధీ జి చేసిన పోరాటాల గురించి చిన్నారులకు క్లుప్తంగా వివరిస్తూ మహాత్మా గాంధీ ఆనాడు స్వతంత్రం కోసం.సత్యం, అహింస అనే ఏకైక ఆయుధంగా చేసుకొని స్వాతంత్ర సంగ్రామానికి నాయకుడై ముందుకు నడిపిన మహాత్మా గాంధీ అనేక ఉద్యమలు ఎన్నో పోరాటాలు చేసి భారత దేశానికి స్వాతంత్రం వచ్చేలా చేశారు. భారతజాతి బిడ్డగా జాతిని కాపాడి జాతి పీత అయ్యారు. అయ్యారు. అని చెప్పారు అలాగే రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పాఠశాల ఉపాధ్యా యులు. జి. కుమార్ రాజా విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ఉద్యోగులు ఎంపీడీవో కు వినతిపత్రం అందజేత



**టేకులపల్లి,జనవరి 30,ప్రజాజ్యోతి:**

మహత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఉద్యోగస్తులు ఎంపీడీవో గడదాసు రవీంద్రరావుకు పలు సమస్యలు వినతి పత్రం అందజేశారు. ఉపాది హమీ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పేస్కేల్ అమలు, గత మూడు నెలలుగా పెండింగ్ జీతాల విడుదల తదితర అంశాల పైన వినత పత్రం అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాలో అందజేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఏపీఓ కాలింగి శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ పాల్గొన్నారు.

## టీ న్యూస్ తోట రామకృష్ణ తల్లి మృతి పట్ల సంతాపం తెలిపిన- కొత్వాల



**పాల్వంచ,జనవరి30 (ప్రజా జ్యోతి ):**
పాల్వంచ శ్రీనివాస కాలనీ కి చెందిన టీ న్యూస్ విలేకరి తోట రామకృష్ణ మాతృమూర్తి రఘునందమ్మ మరణించగా గురువారం రామకృష్ణ నివాసంలో ఆమె భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి, నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి,చల్లగుండ్ల వీరభద్రం,విలేకరి కొప్పుల రవీందర్,చావా రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



**భద్రాచలం టౌన్, జనవరి 30(ప్రజాజ్యోతి ):**
మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక టీఎన్జీవోస్ భవనం నందు ప్రెసిడెంట్, సెక్రటరీ డెక్క నరసింహారావు, గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ వర్ధంతి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్ర సిద్ధించడంలో ప్రముఖ పాత్ర వహించిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని, వారు చేసిన సేవలు మరువలేనివని, భావితరాల వారి నేటి స్వేచ్ఛ స్వతంత్రాలను ఆస్వాదిస్తున్నారంటే ఇటువంటి మహానుభావుల గొప్పతనం అని, అట్టి మహానుభావుడిని ప్రతి ఒక్క భారతీయుడు గుర్తుంచుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాదిక్ పాషా ట్రెజరర్ పడిగ నరసింహారావు కృష్ణ అపర్ణ అంజిబాబు శంకర్ హరి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## నేటితరం వారు గాంధీ బాటని ఆదర్శంగా తీసుకోవాలి

**భద్రాచలం టౌన్, జనవరి 30(ప్రజాజ్యోతి ):**
భారత జాతిపిత, దేశ స్వాతంత్ర్య సంపార్జనకై అవతరించిన అవధూత, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఏహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ నందు వార్డెన్ గుగులోత్ మోహన్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ అ హింసనే పరమధర్మమని గట్టిగా నమ్మిన ఘటికుడు అని,దేశ స్వాతంత్ర్య సమపార్జనలో చైతన్య పతాకమై ముందు నడిచి, సత్యము, సహనం అనే వాటిని ఆయుధాలుగా చేసుకొని ఆంగ్లేయులను గడగడలాడించి దేశం కోసమే తన జీవితాన్ని అర్పించిన త్యాగధనుడు అని అన్నారు. నేటి పౌరులు అందరూ గాంధీజీ ఆశయాలని ఆదర్శంగా తీసుకొని గాంధీజీ బాటలో నిలవాలని అన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## భద్రాద్రి రామయ్యకు నిత్యకళ్యాణం



**భద్రాచలం, జనవరి 30 (ప్రజాజ్యోతి):**
భద్రాచలం దివ్యక్షేత్రంలోని బేడా మండపంలో అర్చకులు గురువారం స్వామివారికి నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధాన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్య బలిహరణ, నిత్యపూజలు జరిపారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరధ్యానంతో డ్రైవింగ్ ...ప్రమాదానికి కారణమవుతుంది

**–ఎంవీఐ వెంకటపుల్లయ్య**



**భద్రాచలం, జనవరి 30 (ప్రజాజ్యోతి ) :**
పరధ్యానంతో డ్రైవింగ్ చేస్తే ప్రమాదానికి కారణమవుతుందని భద్రాచలం ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. గురువారం యూనిట్ కార్యాలయంలో లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటారు వెహికల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్, ఫిట్నెస్ కు వచ్చిన వాహనదారులకు ఆయన రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగం గా అవగాహన కల్పించారు. వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు. రోడ్డు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, వాహనదారులు పత్రాలు ఖచ్చితంగా కలిగి ఉండాలని, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటిస్తే సరిపోతుందన్నారు. అనంతరం వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో లారీ, కారు, ఆటో, ద్విచక్రవాహనదారులు, పట్టణంలోని పలు యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

## ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలి

**ఏజెన్సీలో ప్రభుత్వ ఉద్యోగాలు గిరిజనులతో భర్తీ చేయాలి**

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్**



**టేకులపల్లి, జనవరి 30,ప్రజాజ్యోతి :**
టేకులపల్లి మండలం మొక్కంపాడు తండాలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ తెలంగాణ ప్రభుత్వం ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేసి ఏజెన్సీలో 100% ప్రభుత్వ ఉద్యోగాలు గిరిజనులతో భర్తీ చేయాలి అందు కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని దేశవ్యాప్తంగా లంబాడీలు మాట్లాడే గోర్ బోలి భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చి, అధికారిక భాషగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలన్నారు. ఫిబ్రవరి 15న జరిగే సేవాలాల్ మహారాజ్ జయంతికి దేశవ్యాప్తంగా సెలవు దినం ప్రకటించాలని కోరారు.గిరిజన చట్టాలైన 1/70, పీసా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, నామినేటెడ్ పదవుల్లో లంబాడీలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ శ్రీనివాస్ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, రవి నాయక్ ,రాంజీ నాయక్, హనుమంతు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాబురావు, బద్రు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు ఇవ్వటం మరిచారు

**– మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్**



**భద్రాచలం టౌన్, జనవరి 30(ప్రజాజ్యోతి ):**
డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకు ఇవ్వటం మరిచారు అని,దీనిపై ప్రభుత్వం దృష్టి ఉంచి పేదలకు డబుల్ బెడ్ రూమ్ కేటాయించలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ డిమాండ్ చేశారు . స్థానిక ఎ యం సి కాలనీ నందు దేగల శివ అధ్యక్షతన నిర్వహించిన మాల మహా నాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని అయన మాట్లాడుతూ తరాలు మారిన, యుగాలు మారిన దళితుల తలరాతలు మారటం లేదని, ప్రభుత్వం అర్హులు కానీ వారికి డబల్ బెడ్ రూమ్ లు ఇచ్చి పేదలకు డబుల్ బెడ్ రూమ్ మరిచారని అన్నారు. గత 15 సంవత్సరాలుగా అద్దెలకి ఉండే పేదలకు డబల్ బెడ్ రూమ్ దక్క కుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు.గత ప్రభుత్వంలో డబల్ బెడ్ రూము ఇల్లు రాని పేదలు ఈ ప్రభుత్వంలోనైనా డబల్ బెడ్ రూములు వస్తాయని ఆశ పడిదే కొంత మంది దళారులు పేదల సొంతింటి కలను సొమ్ము చేసుకుంటూ తమ సామాజిక వర్గానికి ఇచ్చుకుంటూ రాజకీయ బలంతో మేమే నాయకులం మేము చెప్పిందే వేదం అని ఇష్టానుసారం గా వ్యహరిస్తున్నారని అన్నారు.పేదలు అద్దెలు నెలకి 4000 రూపాయలు అద్దె కట్టలేక జీవిస్తున్న వారు చాలా మంది ఉన్నారని, డబల్ బెడ్ రూమ్ ప్రక్రియను ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, పోదెం వీరయ్య పేదల ఇంటి కల నెరవేర్చినందుకు ప్రభుత్వంతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదిగిన ఇప్పించగలరని కోరుకున్నారు .ఈ సమావేశం లో ప్రమీల, రాజు, మేరీ ,బర్ల రామకృష్ణ, దాసరి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మర్కోడు నుంచి కరకగూడెం రోడ్డు నిర్మాణం చేయాలి

**అటవీ అనుమతుల పేరుతో రోడ్డు ఆపడం వల్ల గిరిజన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు**

**–పోతినేని సుదర్శన్ ,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**



**ఆళ్ళపల్లి. జనవరి30. ప్రజాజ్యోతి**
గురువారం:మర్కోడు నుంచి కరకగూడెం వరకు రహదారి నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గురువారం నాడు మర్కోడులో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అటవీ అనుమతుల పేరుతో రోడ్డు నిర్మాణం ఆపడం వల్ల గిరిజన ప్రజలు రవాణా సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, ప్రభుత్వం మైనింగ్ కార్యకలాపాల కోసం అభయారణ్యంలో ఉన్న వందల ఎకరాలు అటవీ భూములను ఇస్తున్నారని అన్నారు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మాత్రం అటవీ అనుమతుల పేరుతో రోడ్డు నిర్మాణం అడ్డుకోవడం సరికాదని అన్నారు, ఏజెన్సీ జిల్లాల్లో అనేక చోట్ల రోడ్డు నిర్మాణాలు ఆగిపోయాయని విమర్శించారు, గతం లో ఖమ్మం నుంచి కరకగూడెం వరకు బస్సు సౌకర్యం ఉండేదని అన్నారు, ప్ర భుత్వం వెంటనే స్పందించి అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం గిరిజనుల ఉమ్మడి హక్కులు కల్పించి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చే శారు, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన ఆళ్ళపల్లి మండలంలో గిరిజన,గిరిజనేతర ప్రజలు పోడు భూములు సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని ఆ భూములకు కరెంట్ సౌకర్యం, సాగునీటి బోర్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, గిరిజనేతరులకు అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఒకేసారి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య,ఎజె రమేష్,రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ,లిక్కి బాలరాజు, మండ ల నాయకులు బొమ్మల కనక రాజు, ముసలి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# మాటలు చెప్పారు... మాయ చేస్తున్నారు

**బూటకపు హామీలతో ప్రజలను ముంచారు**


**ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దమ్ము కాంగ్రెస్ పార్టీకి లేదు...**

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి**



*అశ్వారావుపేట, జనవరి 30, ప్రజాజ్యోతి:*

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ముందు ప్రజలకు మాయ మాటలు చెప్పారని ఇప్పుడు మాయ చేస్తున్నారని, బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 420 రోజులు అయిందని ఆ పార్టీ ఇచ్చిన 420 హామీలపై పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నియోజకవర్గం లోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు సద్బుద్ధి కలగజేసి , ప్రజలకు వారు ఇచ్చిన హామీలను అమలు చేసేలా మంచి బుద్ధి కలగాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల్లో గెలిచేందుకు అమలు గాని బూటకపు హామీలను ప్రజలకు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయలేక ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. 420 బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి వారే తగిన సమయంలో బుద్ధి చెప్తారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోతుందని అబద్ధపు హామీలను నమ్మి ప్రజలు నష్టపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జుజ్జూరపు వెంకన్న బాబు, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, సీనియర్ నాయకులు వగ్గేల పూజ ,మందపాటి మోహన్ రెడ్డి, శీమకుర్తి వెంకటేశ్వరరావు, శ్రీరామమూర్తి ,బజారయ్యా తాళం సూరిబాబు,ధర్మ, బుచ్చిబాబు, సోమని రమేష్, శెట్టిపల్లి రఘురామ్ ,మోటూరి మోహన్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సాయినాథుని మందిరాలలో ప్రత్యేక పూజలు

**మాఘమాసం తొలి గురువారం కావడంతో పోటెత్తిన భక్తులు**



*అశ్వారావుపేట, జనవరి 30, ప్రజాజ్యోతి:*

మాఘమాసం తొలి గురువారం కావడంతో మండలంలోని షిర్డీసాయిబాబా మందిరాలలో భక్తులు బారులుతీరి ప్రత్యేక అభిషేకాలు,పూజలు నిర్వహించారు. వినాయకపురం గ్రామంలో ఉన్న షిర్డీసాయిబాబా మందిరంలో ఉదయం నుంచి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెంరోడ్డులో ఉన్న శ్రీ జ్ఞానసాయిబాబా మందిరంలో కొలువుదీరిన సాయినాథునికి మందిర అర్చకులు శుభం దీక్షిత్ ఆధ్వర్యంలో ఉదయం 5 గంటలకు బాబా మేలుకొలుపుతో ప్రారంభమైన పూజలు 5 గంటల15 నిమిషాలకు కాకడహారతి 6 గంటలకు బాబాకు పంచామృత అభిషేకాలు నిర్వహించి పూలమాలలతో అలంకరించారు.ప్రత్యేకపూజలు, అష్టోత్తరం జరిపి భక్తులకు దర్శనానికి అనుమతించారు. మధ్యాహ్నహారతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 7 గంటలకు పల్లకిసేవచేసి, 8:30గంటలకు బాబాపవళింపు సేవను(శేజ్ హారతి) కొనసాగించారు.ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి సేవ సమితి సభ్యులు ముళ్ళపూడి సూరిబాబు, విమల శ్రీదేవి ,రాజేష్,రమాదేవి,గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గం అనుసరణీయం : పొదెం వీరయ్య



*భద్రాచలం, జనవరి 30 (ప్రజాజ్యోతి):*

భారత జాతిపిత గాంధీ మార్గం అనుసరణీయమని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య అన్నారు . గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం భద్రాచలం పట్టణంలోని కూరగాయ మార్కెట్ సెంటర్ లో గాంధీ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ...భారత జాతీయ ఉద్యమంలో గాంధీజీ నిర్వహించిన పాత్రను గుర్తు చేశారు. బ్రిటిష్ దాస్య శృంకలాల నుంచి భరతమాత విముక్తి కోసం గాంధీజీ నిర్వహించిన పోరాటం ప్రశంసనీయమన్నారు. ప్రధానంగా గాంధీ నిర్వహించిన సత్యాగ్రహం, అహింసా విధానం ఆదర్శప్రాయమన్నారు. గాంధీజీ బాటలో నేటి తరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్ సి సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ , కురిచేటి శ్రీనివాస్, తమ్మల్ల వెంకటేశ్వర్లు, యడారి ప్రదీప్, కొల్లపూడి వరుణ్, శేషు, పందాల సరిత, రామ్ ప్రసాద్, శీలం రామ్మోహన్ రెడ్డి, బసవరాజు, కాపుల శ్రీను పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలి

*భద్రాచలం, జనవరి 30 (ప్రజాజ్యోతి) :*

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలుచేయాలని, అమలుగాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితిలేదని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు పాతమార్కెట్ సెంటర్ లోని మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆరోజు సునీల్ కుమార్, కో-కన్వీనర్ రేపాక పూర్ణచందర్రావు, నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణలు మాట్లాడుతూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 420 రోజులు పూర్తయిన సందర్భంగా ఆనాడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేశారు. అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చి యువత, విద్యార్థులు, మహిళా, రైతు, ఎస్సీ డిక్లరేషన్ల పేరుతో దేశంలో ఉన్న కాంగ్రెస్ అగ్రనాయకులు ప్రియాంకగాంధీ, రాహుల్ గాంధీ , సోనియాగాంధీలను తీసుకువచ్చి విస్తృత ప్రచారం చేయించి ఇచ్చిన హామీలు అమలుచేయడంలో ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. ఈ



కార్యక్రమంలో నాయకులు కోలా రాజు, కొల్లం జయ, ప్రేమక్కుమార్, బత్తుల నర్సింహులు, గుంజా ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, అంబటికర్ర కృష్ణ, చిట్టిమళ్ల అనిల్ కుమార్ , డానియేల్, ప్రదీప్, కొలిపాక శివ, కీసర యువరాజు, కల్లూరి శ్రీరాములు, బాడిన నాగరాజు, రావూరి రవికిరణ్, మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి , పూజల లక్ష్మి , ప్రియాంక, తెల్లం రాణిలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకునికి మెచ్చా పరామర్శ



*దమ్మపేట, జనవరి30 (ప్రజాజ్యోతి) ;*

ఇటీవల కంటి సంబంధిత అనారోగ్యానికి గురై ఆపరేషన్ చేయించుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాజీ కోఆప్షన్ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు షేక్ బుడే ను పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు.ఈ క్రమంలో ఆయన ఆరోగ్య పరిస్థితి పై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న మెచ్చా, తగిన విశ్రాంతి తీసుకోని త్వరగా కోలుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జారే మండల పర్యటన....



*దమ్మపేట, జనవరి 30 (ప్రజాజ్యోతి) ;*

అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ గురువారం దమ్మపేట మండలంలో పర్యటించారు. ఈ క్రమంలో మండల పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో అనారోగ్యం మృతిచెందిన చిన్ని వెంకటేశ్వరరావు దశదిన కార్యక్రమంలో పాల్గోని,వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ పనులను పర్యవేక్షించి,వారికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## యువతకు గాంధీజీ స్ఫూర్తి



*టేకులపల్లి, జనవరి 30, ప్రజాజ్యోతి :*

అహింసా మార్గంలో దేశానికి స్వాతం త్ర్యం సాధించి మహాత్మాగాంధీ యువతకు ఆదర్శంగా నిలిచారని కాంప్లెక్స్ హెచ్ఎం మెరుగు శ్రీనివాస్ అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ జాతి సమగ్రత,సమైఖ్యతలను పరిరక్షించేందుకు గాంధీ అనుసరించిన శాంతియుత మార్గం అందరికీ ఆదర్శనీయమన్నారు. గాంధీజీ దేశానికి స్వాతంత్రం తెచ్చిన పోరాట యోధుడు అని కొనియాడారు. సంవత్సరానికి ఒకసారి వర్ధంతి, జయంతి కార్యక్రమాలు చేయడమే కాకుండా గాంధీజీ చెప్పిన విషయాలను పాటిస్తూ ఆయన ఆశయాల సాధనకై యువత ముందుండాలన్నారు. కాంప్లెక్స్ ఉన్న ప్రతి ఉపాధ్యాయులు నిత్య విద్యార్థిగా ఉండలని విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని , మండలంలో మన కాంప్లెక్స్ ముందు వరుసలో ఉండేటట్టు కష్టపడలని, సమయపాలన పాటించి మంచి నాణ్యమైన బోధన విద్యార్థులకు అందించాలని, ప్రభుత్వా చేపట్టే బాలమేల కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో నిర్వహించి సృజనాత్మత గల బోధనోపకరణలు తయారు చేయించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణా దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం వాల్ క్యాలెండర్ను ఉపాధ్యాలు చేత ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ లో ఉన్న అందరూ పాఠశాల హెడ్, మాస్టర్ లు లక్ష్మణ్, వెంకయ్య , వెంకట్రం , సుజాత , హాతిరం పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి


## ఊసరవెల్లిలా మాటలు మారుస్తున్న రేవంత్ రెడ్డి

**భీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లాకావత్ గిరిబాబు**

*జూలూరుపాడు, జనవరి 30 (ప్రజా జ్యోతి)*



ఊసరవెల్లినిమించి సీఎం రేవంత్ రెడ్డి మాటలు మారుస్తున్నాని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు ఒక ప్రకటనలో విమర్శించారు. వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి.. సంక్రాంతికి ఇస్తామని మరోసారి మాట తప్పారని ధ్వజమెత్తారు. జనవరి 26న ఇస్తామని చెప్పి మార్చి 31 వరకు అని మాట మార్చడమే మరో నిదర్శనం అని పేర్కొన్నారు. ఇప్పుడే తీసుకుంటే రైతు బంధు రూ.10 వేలు, డిసెంబర్ 9 తర్వాత తీసుకుంటే రూ.15 వేల రైతుభరోసా అని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి రైతులను నమ్మించి గొంతు కోశారని మండిపడ్డారు. ఇలా పలు అంశాల్లో మాట తప్పారని తెలిపారు. ముఖ్యంగా అన్నదాతలను నమ్మించి రేవంత్రెడ్డి సర్కార్ మోసం చేసిందని, రైతులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోయారని తెలిపారు. రేవంత్ మాటలను నమ్మి రైతులు ఆగమయ్యారని, కాంగ్రెస్ పాలన రైతులకు కన్నీళ్లే మిగిల్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. బ్యాంకులో పంట రుణం తీసుకున్నందుకు వడ్డీ వసూలు కింద కల్యాణలక్ష్మి సాయాన్ని జమ చేసుకుంటున్నారని మండిపడ్డారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం. పూచీ నాది. రుణాలు తెచ్చుకోని వారు పరుగెత్తి తెచ్చుకోండి' అని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి.. 20 24 ఆగస్టు 15 వరకు రుణమాఫీ గడువు పొడిగించారని గుర్తుచేశారు. దసరా వరకు రుణమాఫీ అని చెప్పినా నేటికీ 20 లక్షల పైచిలుకు రైతులకు రుణమాఫీ కాలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఓ సీజన్ మొత్తానికి పెట్టు బడి సాయం బంద్ చేసి రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. స్థానిక ఎన్నికల కోసమే పథకాల పేరిట మాయమాటలు చెప్తున్నారని విమర్శించారు.

## భద్రాచలం డీటీగా ధనియాల

*భద్రాచలం, జనవరి 30 ప్రజాజ్యోతి :*



భద్రాచలం డిప్యూటీ తహశీల్దార్ గా ధనియాల వెంకటేశ్వర్లు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. బూర్గంపహాడ్ తహశీలార్ కార్యాలయంలో గతంలో యూడీసీగా, కలెక్టర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి ప్రస్తుతం పదోన్నతిపై డిప్యూటీ తహశీల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. వెంకటేశ్వర్లును కార్యాల య ఉద్యోగులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## మహనీయుల ఆశయాలు, పోరాటాల స్ఫూర్తితో ముందుకు సాగాలి

**– ఐటీడీఏ పీవో రాహుల్**

*భద్రాచలం, జనవరి 30 (ప్రజాజ్యోతి) :*



స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల ఆశయాల, పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశమందిరంలో జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతిని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. తొలుత మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం పీవో మాట్లాడుతూ భరతమాత విముక్తి కోసం జరిగిన స్వతంత్ర సంగ్రామంలో ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని, దేశం కోసం అమరులైన ఆ త్యాగమూర్తుల జ్ఞాపకార్ధం జాతిపిత మహాత్ముని వర్ధంతిని అమరవీరుల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ దేశస్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులను స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ , ఎస్ఎసీ రవీంద్రనాథ్. ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎస్వో భాస్కర్, ఉద్యానవన అధికారి ఉదయ్కుమార్, పీవీటీజీ అధికారి మణిధర్, జేడీఎం హరికృష్ణ, వివిధశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ అండ్ పీసీ నూతన పిట్ కమిటీ ఎన్నిక






*ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి*

ఇల్లందు ఏరియా ఎఐటియుసి ఎస్ అండ్ పీసీ నూతన పిట్ కమిటీ కార్యదర్శిగా దాట్ల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు మాట్లాడుతూ పిట్ సహాయ కార్యదర్శులుగా ఎస్. కె. హుస్సేన్, తిరుపతి, ఎస్. రవి లను ఎన్నుకున్నామన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ కార్మికుల సమస్యలపై వారి సంక్షేమంపై నిత్యం స్పందించాలని బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సివిల్ డిపార్ట్మెంట్ పిట్ కార్యదర్శి విజయరాజ్, టి. కామరాజు, రామస్వామి, నజీరుద్దీన్, పాపారావు, సురేష్, గౌతమ్ కుమార్, ఎస్. రవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, జగదీష్, హుస్సేన్ పాల్గొన్నారు.

